హోలీ.. సంబురాల కేళీ

- అర్ధరాత్రి కాముడి దహనాలు
- సహజ రంగులే చల్లుకోవాలి
- ఊరూరా రంగుల సంబురాలు

హోలీ రె రంగ హోలీ చమ్మకేళి రె హోలీ అంటూ రంగుల పండగను ఆనందోత్సాహాల మధ్య చిన్నాపెద్దా తేడా లేకుండా జరుపుకొన్నారు. కేవలం రంగులకే కాకుండా దావత్‌ల కూ పెద్ద పండగనే. స్నేహితులు, బంధువులంతా కలిసి ఆనందంగా గడిపారు. హోలీ పండుగ పురస్కరించుకుని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. పాల్గుణ మాసం కామునిపౌర్ణమి పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా పలు కూడళ్లలో శనివారం రాత్రి కామ దహనం చేశారు. ఈ సందర్భంగా కట్టెలు, పిడకలు సేకరించి పూజలు నిర్వహించి దహనం చేశారు. కామ దహనంలో ప్రజలు పాల్గొన్నారు.

- మెదక్ నెట్‌వర్క్, మార్చి 24

రామాయంపేటలో రంగులు చల్లుకుంటున్న కుటుంబ సభ్యులు

మెదక్ రూరల్ : విరబూసిన మోదుగు పూలచెట్టు

మెదక్ మున్సిపాలిటీలో కామ దహనం

రామాయంపేట గాంధీ విగ్రహం వద్ద కామదహనం

చిలిపిచెడ్ : చండూర్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు

వెల్దుర్తిలో యువకుల హోలీ సంబురాలు

రామాయంపేటలో చిన్నారుల సంబురాలు

రేపు 'పేట' మండల సర్వసభ్య సమావేశం

రామాయంపేట, మార్చి 24 : రామాయంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ భిక్షపతి, ఎంపీడీవో షాజిల్ ఉద్దీన్ తెలిపారు. సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు, ఉన్నతాధికారులు, మండల అధికార బృందం, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్లు, కార్యదర్శులు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

చిన్నశంకరంపేట, మార్చి 24 : ఏటీఎంను పగులగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లడానికి కొందరు విఫలయత్నం చేసిన ఘటన చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గవ్వపల్లి చౌరస్తాలో శనివారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై నారాయణ తెలిపిన వివరాలు.. గవ్వలపల్లి చౌరస్తాలో మెదక్ రోడ్డు వెంట ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను కొందరు దుండగులు పగులగొట్టి డబ్బులు తీయడానికి ప్రయత్నం చేశారు. మిషన్ తెరుచుకోకపోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఏటీఎం సూపర్‌వైజర్ సాయన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సీసీ కెమెరాలో నిందితులను గుర్తించామని ఎస్సై వివరించారు.

వృద్ధురాలు మృతి

రామాయంపేట, మార్చి 24: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో వృద్ధురాలు మృతిచెందిన ఘటన రామాయంపేటలో శనివారం రాత్రి జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాలు.. రామాయంపేటకు చెందిన ఎర్రబట్టు వనజ(60) కుమారుడితో పది రోజుల క్రితం బైక్‌పై కామారెడ్డికి వెళ్తున్నది. బైక్‌పై నుంచి కింద పడింది. వెనక నుంచి వస్తున్న టాటా ఏసీ వాహనం ఆమె కాళ్లపై నుంచి వెళ్లింది. దీంతో వృద్ధురాలు రెండు కాళ్లు విరిగిపోయాయి. చికిత్స కోసం కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన, ఆ తర్వాత హైదరాబాద్‌లోని కిమ్స్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం రాత్రి మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, TATIKONDA LAKSHMI, W/o TATIKONDA RAMESH (Old name), R/o.H.No.19-78/1 Ramayampet (V&M), Medak (D), I Have Changed My Name, My Husband Name As THATIKONDA LAKSHMI W/o.THATIKONDA RAMESH (New name)

NTZ-324669

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

మనోహరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మనోహరాబాద్, మార్చి 24: కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఎంపీటీసీ లతా వెంకట్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. మెదక్ లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ తరుపున పోటీ చేయనున్న వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు అధికార దాహంతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అమలు చేస్తానన్న హామీలు నీటి మూటలుగా మారాయన్నారు. 100 రోజులు గడిచినా ఒక్క హామీ నెరవేరలేదన్నారు. కేసీఆర్ మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలు ప్రజలకు అందజేశారన్నారు. పదేండ్లలో గ్రామాల రూపురేఖలు మార్చి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నేతలు వెంకటేశ్ యాదవ్, సాయిబాబు, శేఖర్‌గౌడ్, కుమార్‌గౌడ్, రవియాదవ్, సాయి, నర్సింగ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర సేవలో 'ప్రసాద్ చారిటబుల్'

కుట్టుమిషన్ అందజేస్తున్న శివకుమార్‌గౌడ్

శివ్వంపేట, మార్చి 24: ప్రసాద్ చారిట బుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని హైకోర్టు సీనియర్ న్యాయవాది, ట్రస్టు చైర్మన్ శివకుమార్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ప్రసాద్ చారిట బుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శివ్వంపేటకు చెందిన రాజిపేట కిషన్ కుమార్తెకు కుట్టుమిషన్, గ్రామానికి చెందిన దివ్యాంగుడు బాసంపల్లి చిన్నస్వామిగౌడ్‌కు కిరాణాషాపు నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సూర్యంకుమార్‌గౌడ్, విశ్వశ్రీ లాచాంబర్ లిఖితశ్రీనివాస్, న్యాయవాది వజ్జ హన్మంతు, కొండల్, పోచాగౌడ్, సత్యనారాయణగౌడ్, చిన్న, కిషన్ ఉన్నారు.

కబేలా నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

ఫిర్యాదు చేస్తున్న నాగసాన్పల్లి గ్రామస్తులు

పాపన్నపేట, మార్చి 24: ఏడుపాయల వనదుర్గా సన్నిధిలో కబేలా నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని నాగసాన్పల్లి గ్రామస్తులు ఇన్‌చార్జి ఈవోకు ఆదివారం ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా కబేలా నిర్వహిస్తూ భక్తుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఫిర్యాదు చేసినవారిలో యువజన నాయకులు భరత్ గౌడ్, దుర్గేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం చేసిన పూర్వ విద్యార్థులు

ఆర్థికసాయం అందజేస్తున్న చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

తూప్రాన్, మార్చి 24: తూప్రాన్‌కు చెందిన షాదుల్ కొంత కాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న చిల్డ్రన్స్ హైస్కూల్ 1994-95 విద్యాసంవత్సరానికి చెందిన తోటి స్నేహితులు చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల నగదును ఆదివారం షాదుల్‌కు అందజేశారు. 40 ఏండ్లుగా చిల్డ్రన్స్ హైస్కూల్‌లో చదివిన విద్యార్థులతో కలిసి చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రవికుమార్, సత్యనారాయణ, నరహరిచారి, అశోక్, అంజాద్ ఉన్నారు.

బాధితుడికి బీఆర్ఎస్ నేత చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు రాజేందర్‌రెడ్డి

చిలిపిచెడ్, మార్చి 24: అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ యూత్ నాయకుడు ఎల్లయ్యగారి రాజేందర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. శీలంపల్లి గ్రామానికి చెందిన మంగళి సత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నది. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్‌రెడ్డి రూ.10వేలు వైద్యచికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో భగవంత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, సాయి రెడ్డి, భూపాల్, శేఖర్, ప్రభు ఉన్నారు.

మెదక్ చర్చిలో భక్తిశ్రద్ధలతో మట్టల పండుగ

దైవ సందేశం చేస్తున్న సీఎస్ఐ మినిష్టిరియల్ బోర్డు కన్వీనర్ విల్సన్

మెదక్ చర్చి చుట్టూ శిలువ, మట్టలతో ఊరేగింపు..

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 24: మెదక్ మహా దేవాలయంలో (చర్చి) చర్చి కమిటీ ఆధ్వర్యంలో మట్టల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది. యేసు శిలువపోపాటు మట్టలతో భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ మహా దేవాలయం చుట్టూ ఊరేగించారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడం చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. యేసు ప్రభువు జేరుసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినప్పుడు అక్కడి ప్రజలు యేసును గాడిదపై తీసుకుని వస్తూ పెద్దఎత్తున వివిధ రకాల మట్టలతో (చెట్ల కొమ్మలతో) ఘన స్వాగతం పలుకుతారు. దీన్నే క్రైస్తవులు మట్టల పండుగగా ఆచరిస్తారు. ఈ మట్టల పండగను గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారం చేసుకుంటారు. ఈ వారాన్ని పరిశుద్ధ వారంగా పరిగణిస్తారు. ఈ సందర్భంగా సీఎస్ఐ మినిష్టిరియల్ బోర్డు కన్వీనర్ రెవరెండ్ విల్సన్ భక్తులనుద్దేశించి దైవ సందేశం వినిపించారు. ప్రార్థనల్లో పాస్టర్లు డేవిడ్, శ్రీనివాస్, సువర్ణ, జైపాల్, సీఎస్ఐ కమిటీ సభ్యులు గంట సంపత్, జాన్సన్, శాంసన్‌సందీప్, గెలెన్, నోబుల్‌సన్, సువన్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ చర్చిలో భక్తుల ప్రార్థనలు

చేగుంటలో క్రైస్తవుల ర్యాలీ

చేగుంట, మార్చి 24: చేగుంటలో క్రైస్తవులు మట్టల పండుగ నిర్వహించారు. పామ్ సండే సందర్భంగా చేగుంటలోని ఐపో చర్చి సభ్యులు, క్రైస్తవులు ఈత మట్టలతో పురవీధుల్లో పర్యటిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ కాపరి ప్రభుదాస్, సభ్యులు శాంసన్, సుధాకర్, సిద్ధిరాములు, అభిలాష్ ఉన్నారు.

చేగుంటలో ఈత మట్టలతో వీధుల్లో పర్యటిస్తున్న ఐపో చర్చి సంఘ సభ్యులు, క్రైస్తవ భక్తులు

తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో విద్యార్థుల పర్యటన

తునికి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 24 : ఉమ్మడి జిల్లాలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రాన్ని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విద్యార్థులు ఆదివారం అధ్యాపకులు దినకర్, రాజు విశ్వనాథం, మౌనికతో కలిసి సందర్శించారు. విజ్ఞాన కేంద్రంలో వర్మీ కంపోస్ట్ తయారీని అక్కడి శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువులతో పండిస్తున్న పంటల అభివృద్ధి విధానాన్ని పరిశీలించి శాస్త్రవేత్తలతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

జాబ్‌మేళాకు అపూర్వ స్పందన

మనోహరాబాద్, మార్చి 24: మండలంలోని కూచారంలో మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగం, అపెక్స్ ఎస్టీజీ, చౌక్‌ప్లాట్ ఫాం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్‌రంజన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని 100మంది నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పనపై అవగాహన కల్పించామన్నారు. పదో తరగతి నుంచి ఇంటర్ వరకు వారి అర్హతలను బట్టి స్కిల్ ట్రైనింగ్‌పై అవగాహన కల్పించి, దరఖాస్తులు స్వీకరించారు. మేళాలో వలంటీర్లు, అపెక్స్ ఎస్టీజీ ఫౌండర్ మెంబర్ సుదీర్‌కుమార్, చౌక్‌ప్లాట్ ఫాం ఫౌండర్ అభిషేక్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రీరామనవమికి ఏర్పాట్లు

రామాయంపేట, మార్చి 24 : ఏప్రిల్ 17న జరిగే శ్రీరామ నవమి వేడకలను ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ ఆదివారం తీర్మానించింది. రామాయంపేటలో కల్యాణ రామచంద్రస్వామి దేవాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా నక్క సిద్ధిరాములు, పటేరి రవీందర్, అధ్యక్షుడిగా నవాత్ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా పటేరి రాము, నవాత్ రాజేంద్రప్రసాద్, నవాత్ మహేశ్, కార్యదర్శులుగా మధునాల స్వామిగౌడ్, సరిదే వెంకటేశం, నవాత్ ప్రసాద్, సాంగని నాగరాజు, కోశాధికారిగా నవీన్, పీఆర్‌వోగా నవాత్ కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు సమావేశమై శ్రీరామ నవమి రోజున ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తామన్నారు.

అంబాజిపేటలో ఇఫ్తార్ విందు

చిన్నశంకరంపేట, మార్చి 24: అంబాజిపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పాల్గొన్నారు. మసీదులో ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి.బురానోద్దీన్ మసీద్‌కు కబ్రస్థాన్ ప్రహారీ నిర్మాణానికి, మరమ్మతులకు నిధులు కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ అరుణ గోపాల్‌రెడ్డి, మేడి గణేశ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే, మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మవిశ్వాసం

మనోహరాబాద్, మార్చి 24 : కరాటే, మార్షల్ ఆర్ట్స్‌తో పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, మాస్టర్ సంజీవ్ అన్నారు. ఆదివారం మనోహరాబాద్‌లో ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్ యాదవ్, సాయిబాబు, శేఖర్‌గౌడ్, కుమార్‌గౌడ్, రవియాదవ్, సాయి, వెంకటేశ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలకు రావాలని ఆహ్వానం

మైనంపల్లికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

చేగుంట, మార్చి 24: రుక్మాపూర్‌లో వనదుర్గ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవానికి రావాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును ముదిరాజ్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆదివారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఏప్రిల్ 1న జరిగే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు రావాలని కోరారు. వారిలో రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మ్యాకల పరమేశ్, ఎంపీటీసీ గాండ్ల లతానందం, రెడ్డిపల్లి సొసైటీ మాజీ చైర్మన్ తాడెం వెంగళ్‌రావు, సాబేర్, ముదిరాజ్ నాయకులు మ్యాకల మోహన్, భిక్షపతి, శ్రీరామ్ శివయ్య ఉన్నారు.

కొయ్యగుట్ట మల్లన్నకు ప్రత్యేక పూజలు



మల్లికార్జునస్వామి ఆలయంలో పట్నం వేసి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మెదక్ రూరల్, మార్చి 24: మంబోజిపల్లి శివారులోని కొయ్యగుట్ట మల్లన్నస్వామికి ఆలయ పూజారి మల్లన్న ఆధ్వర్యంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, ఒడి బియ్యం, ముడుపులు కట్టి, పట్నం వేశారు. ఒగ్గు కళాకారులు, మహిళా భక్తులు మంగళహారతులతో బోనాలు సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు.